బ్రిటన్‌లో కదంతొక్కిన రైల్వే కార్మికులు

- ఉధృతంగా కొనసాగుతున్న సమ్మె
- మంగళవారం నుండి ఐదు రోజుల కార్యాచరణ

లండన్ : నూతన సంవత్సరం ఆరంభంలోనే బ్రిటన్‌లో పోరాటసూరీడు పొద్దుపొడిచాడు. వేతనాల పెంపు తదితర డిమాండ్లతో ఇప్పటికే ఉద్యమబాట పట్టిన రైల్వే కార్మికులు మంగళవారం నుంచి సమ్మెకు దిగారు. ఐదురోజుల కార్యచరణను ప్రకటించారు. దాదాపు అన్ని స్టేషన్లలోనూ కార్మికులు ఆందోళనలు చేపట్టారు. పండుగ సీజన్ నేపథ్యంలో రైల్వే సమ్మెతో ప్రయాణాలకు ఇబ్బందులు ఎదురౌతున్నా ప్రజానీకం రైల్వే ఉద్యోగులకు మద్దతుగా నిలిచి పలుచోట్ల ఆందోళనల్లో పాల్గొని సంఘీభావం తెలియజేస్తున్నారు. దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేని రీతిలో రెండంకెలకు ద్రవ్యోల్బణం చేరిన పరిస్థితుల్లో వేతనాలను పెంచాలని రైల్వే ఉద్యోగులు వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు, ఉద్యోగులు సమ్మె బాట పడుతున్నారు. సాధారణంగా లండన్ రైల్వే స్టేషన్లు చాలా

ఉద్యోగుల సమ్మెతో బోసిపోయిన లండన్ రైల్వే స్టేషన్

రద్దీగా, హడావిడిగా వుంటాయి. కానీ మంగళవారం నుంచీ అవన్నీ బోసిపోయి కనిపించాయి. ప్రయాణ షెడ్యూల్లో మార్పులు చేసుకోవాల్సిందిగా బ్రిటన్ రైల్వే సర్వీసులను నిర్వహించే నెట్‌వర్క్ రైల్ ఇప్పటికే ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో ఆదివారం వరకు గణనీయంగా రైలు సర్వీసులు తగ్గుతాయని, మరికొన్ని చోట్ల అసలు సర్వీసులే నడవవని తెలిపింది. మంగళవారం నుండి ఐదు రోజుల పాటు సాగే ఈ సమ్మె కార్యాచరణలో 48 గంటల సమ్మెలు రెండు వున్నాయి. ఆర్ఎంటి యూనియన్ సభ్యులు దాదాపు 40వేల మంది ఈ 48గంటల సమ్మెలకు దిగారు. అస్లీఫ్ యూనియన్ గురువారం సమ్మె జరపనుంది. ఇదిలా వుండగా, చర్చలకు రావాల్సిందిగా రవాణా మంత్రి మార్క్ హార్పర్, రైల్వే యూనియన్లను కోరారు. ఈ వారంలో సమ్మెకు దిగాలని కార్మిక సంఘాలు నిర్ణయించాయి. దీనివల్ల రైల్వే పరిశ్రమ తీవ్రంగా దెబ్బ తింటుందని, అందులో పనిచేసే ప్రజల ప్రయోజనాలు దెబ్బ తింటాయని మంత్రి మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. అయితే చర్చలను అడ్డం కొట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందంటూ ఆర్ఎంటి ప్రధాన కార్యదర్శి మైక్ లించ్ విమర్శించారు. కాగా మంత్రి హార్పర్ ఈ విమర్శలను తోసిపుచ్చారు.

ఫేక్ జాబ్స్‌తో మోసపోతున్న నిరుద్యోగులు

- రాష్ట్రాల్లో నష్టపోయిన 50 వేల మంది
- 2020 తర్వాత పెరిగిన మోసాలు
- విదేశాల్లో ఉద్యోగాలంటూ అక్రమంగా లావోస్, మయన్మార్‌కు తరలింపు
- దేశంలో నిరుద్యోగ సమస్యకు ప్రత్యక్ష నిదర్శనం : రాజకీయ విశ్లేషకులు

న్యూఢిల్లీ : జాబ్ రాకెట్ మోసగాళ్లలో పెద్ద పెద్ద ఇంజనీర్లున్నారు. ఇంటర్నెట్ టెక్నాలజీలో గట్టి పట్టున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన కొంతమంది ఒక గ్రూప్‌గా ఏర్పడి దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 'జాబ్ స్కాం'లకు పాల్పడుతున్నారు. ఆకర్షణీయమైన పేర్లతో ఎంప్లాయ్‌మెంట్ వెబ్‌సైట్స్‌ను రూపొందిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్ డెవలపర్స్‌ను నియమిస్తున్నారు. ఒక కోర్ గ్రూప్‌ను ఏర్పాటుచేసి, వారికి సహాయకులుగా 50 కాల్‌సెంటర్ ఉద్యోగుల్ని ఏర్పాటుచేస్తున్నారు. విచారణలో వీరిని పట్టుకోగా ఉత్తరప్రదేశ్‌లోని జమల్‌పూర్, అలీఘర్ ప్రాంతాలకు చెందినవారని ఒడిషా సీనియర్ పోలీస్ అధికారి నారాయన్ పంకజ్ ఇటీవల మీడియాకు వెల్లడించారు. ఈ రాకెట్ బారిన పడిన అభ్యర్థులు శిక్షణ, ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిమిత్తం రూ.70వేలు చెల్లించారని తెలిసింది. రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.3వేలు చెల్లించారు. శిక్షణ కోసం ఎప్పుడు పిలుస్తారా? అని అభ్యర్థులు వేచిచూసి..చూసి..చివరికి మోసపోయామని గ్రహించారు. పోలీసుల్ని ఆశ్రయించే వారి సంఖ్య పెరగుతోంది. గుజరాత్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిషాలలో జాబ్ స్కాంపై పోలీసు కేసులు నమోదయ్యాయి. విచిత్రం ఏంటంటే ఈ ఐదు రాష్ట్రాల్లో మోసాలకు పాల్పడిన జాబ్ రాకెట్ ఒక్కటే.

దేశంలో ప్రతి కుటుంబాన్ని వేధిస్తున్న సమస్య..నిరుద్యోగం. దినపత్రికల్లో ఒక చిన్న ప్రకటన కనిపిస్తే.. కొన్ని లక్షల దరఖాస్తులు వస్తున్నాయి. పలు వెబ్‌సైట్స్‌లో ఉద్యోగాల కోసం వెదుకులాట తీవ్రమైంది. అభ్యర్థుల ఆతృతను ఆసరాగా చేసుకొని ఫేక్ జాబ్ రాకెట్ చెలరేగిపోతున్నది. శిక్షణ పేరుతో అభ్యర్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసి..మోసం చేసిన ఘటనలు అనేకం వెలుగుచూస్తున్నాయి. ఇలాంటిదే ఒడిషాలో ఇటీవల పోలీసులు బట్టబయలు చేశారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రస్థాయిలో ఉందనడానికి ఈ ఘటనలు ఒక నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

- ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం పరిస్థితులు మెల్లమెల్లగా విస్తరిస్తున్నాయి. దాంతో పలు కంపెనీలు కొత్త నియామకాలకు పులిస్టాప్ పెట్టింది.
- భారతదేశ కార్మికరంగంపైనా మాంద్యం ప్రభావం తీవ్రస్థాయిలో ఉండబోతోందని అంచనాలు వెలువడుతున్నాయి.
- 2020లో 15-29ఏండ్ల మధ్య ఉన్న యువకులు ఉద్యోగాలు కోల్పోవటమేగాక, తిరిగి పోందలేదని ఒక సర్వే చెప్పింది.

ఎంప్లాయ్‌మెంట్ వెబ్‌సైట్స్ నడుపుతున్న వ్యక్తులు అభ్యర్థులను అక్రమంగా మయన్మార్, థాయిలాండ్‌కు తరలిస్తున్నారు. లావోస్, కంబోడియాలకు వెళ్లాక సైబర్ క్రైం నేరాల కింద అరెస్టు అవుతున్నారు. భారత్‌లో నిరుద్యోగ సమస్య తీవ్రస్థాయిలో ఉండటమే ఈ జాబ్ స్కాంలకు కారణమవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో నియామకాలు లేకపోవటం సమస్య తీవ్రతను మరింత పెంచిందన్నారు. నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో జాబ్ స్కాంలు ఎక్కువగా జరుగుతున్నాయని సమాచారం.

ఘటనను బీబీసీ రిపోర్ట్ చేసింది. మోసగాళ్లు ఏకంగా రైల్వే టికెట్ ఎగ్జామినర్ ఉద్యోగాల్ని భర్తీ చేశారు. రైల్వే శాఖలో ట్రాఫిక్ అసిస్టెంట్, క్లర్క్..మొదలైన ఉద్యోగాల్ని భర్తీ చేస్తామంటూ నిరుద్యోగ అభ్యర్థులెంతో మందిని మోసం చేశారు. ఒక్కో అభ్యర్థి నుంచి రూ.2లక్షల నుంచి రూ.24 లక్షల వరకు వసూలు చేసినట్టు బీబీసీ వార్తాకథనం పేర్కొన్నది. ఒక నెల రోజులపాటు కొంతమందిని ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో టికెట్ ఎగ్జామినర్‌గా నియమించినట్టు కూడా తెలిసింది. జాబ్ స్కాం రాకెట్స్ నడుపుతున్న అసలు వ్యక్తులు దేశం బయట ఉన్నారని పోలీసుల విచారణలో తేలింది. దుబాయ్, బ్యాంకాక్‌లలో ఉంటూ, తమ ఏజెంట్లను భారత్‌లో నియమించుకొని జాబ్ స్కాంలకు పాల్పడుతున్నట్టు పోలీసులు చెబుతున్నారు.

అక్రమంగా విదేశాలకు

విదేశాల్లో మంచి మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జరిగే మోసాలకు అడ్డుఅదుపు ఉండటం లేదు. వివిధ రకాల

నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న రాష్ట్రాలు (సీఎంఐఈ డిసెంబర్ సర్వే)

రాష్ట్రం	నిరుద్యోగరేటు
హర్యానా	37.4శాతం
రాజస్థాన్	28.5శాతం
ఢిల్లీ	20.8శాతం
బీహార్	19.1శాతం
జార్ఖండ్	18శాతం
జమ్మూకాశ్మీర్	14.8శాతం
త్రిపుర	14.3శాతం
సిక్కిం	13.6శాతం
గోవా	9.9శాతం
ఆంధ్రప్రదేశ్	7.7శాతం

ఏకంగా రైల్వే స్టేషన్‌లో నియామకం

ఇలాంటిదే మరో మోసం (జాబ్ స్కాం) డిసెంబర్‌లో బయట పడింది. ఈ

ప్రకటన

రైతులకు మరియు వ్యవసాయ శాఖా వారికి **Cropvin Agri Pvt. Ltd.,** వారు దిగువ తెలిపిన **100%** నీటిలో కరిగే మిశ్రమ న.భా.పో. ఎరువులు దిగుమతి చేసుకొని అమ్మబడును. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ గెజిట్ ఆర్డర్ నెం.**2900 (E) తేదీ 24 అక్టోబర్ 2015** నిబంధనలకు లోబడి త్వరలో అమ్మకము చేయదలచుకున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

13:40:13	13:05:26
19:11:11	16:08:24
24:24:00	23:00:23
20:20:20	16:44:00
14:35:14	10:26:26
12:44:00	18:46:00
19:19:19	0:40:40+6%ZN

11:11:08-ZN+B Potassium Schoenite (KMS) 06:00:18+Ca+Mg+B

మరిన్ని వివరాలు కొరకు
ఫోన్ నెం.+914042008509.
Email:info@cropvinagri.com

ఇద్దరు అధికారుల హాజరు ఉత్తర్వులపై స్టే విధించిన బెంచ్

ప్రజాశక్తి, అమరావతి

వైద్య సేవల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఎపిఎంఎస్ఐడిసి) చేసిన బిల్లుల చెల్లింపు విషయంలో సింగిల్ జడ్జి ఆర్డర్‌ను డివిజన్ బెంచ్ స్టే విధించింది. వైద్య పరికరాలు, ఫర్నీచర్ సరఫరా చేసినందుకు రూ.3.05 కోట్ల చెల్లింపుల వ్యవహారంలో ఆ సంస్థ వైస్ చైర్మన్, నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) డైరెక్టర్లు వ్యక్తిగతంగా హాజరుకావాలని సింగిల్ జడ్జి ఉత్తర్వులను నిలిపివేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ డివిఎస్ఎస్ సోమయాజుల ధర్మాసనం బుధవారం ఆదేశాలు జారీ చేసింది. రూ.3.05 కోట్లను ఎపిఎంఎస్ఐడిసి చెల్లించడం లేదని పంజాబ్‌కు చెందిన ఆర్మీ సర్జికల్ వర్క్స్ హైకోర్టులో రిట్ దాఖలు చేసింది. దీనిపై వివరణ ఇచ్చేందుకు ఈ నెల 5న స్వయంగా తమ ఎదుట హాజరు కావాలని ఏపీఎంఎస్ఐడీసీ వైస్‌చైర్మన్, నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్‌లను సింగిల్ జడ్జి దేవానంద్ ఆదేశించారు. దీనిని సవాల్ చేస్తూ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి, ఎపిఎంఎస్ఐడిసి వైస్ చైర్మన్, నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్‌లు అప్పీల్ పిటిషన్లు దాఖలు చేశారు. సింగిల్ జడ్జి ఆర్డర్‌పై స్టే విధించిన బెంచ్ విచారణను ఫిబ్రవరి 1కి వాయిదా వేసింది.

సుబ్రహ్మణ్యం హత్య కేసుపై సిబిఐ దర్యాప్తుకు హైకోర్టు నో

ప్రజాశక్తి, అమరావతి

ఎమ్మెల్సీ అనంతబాబు ప్రధాన నిందితుడిగా ఉన్న సుబ్రహ్మణ్యం హత్య కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ(సిబిఐ)కి అప్పగించాలన్న పిటిషన్‌ను హైకోర్టు బుధవారంనాడు తోసిపుచ్చింది. సుబ్రహ్మణ్యం తల్లిదండ్రులు నూకరత్నం, సత్యనారాయణ ఈ పిటిషన్ దాఖలు చేశారు. సిసి ఫుటేజీకి సంబంధించి ఫోరెన్సిక్ నివేదికను 15 రోజుల్లో తెప్పించి కేసు దర్యాప్తు పూర్తి చేయాలని, మూడు నెలల్లో తుది చార్జిషీట్ దాఖలు చేయాలని జస్టిస్ రావు రఘునందన్‌రావు బుధవారం తీర్పు చెప్పారు. సుబ్రహ్మణ్యం హత్యపై అనేక అనుమానాలు ఉన్నాయని పిటిషనర్ లాయర్ జె శ్రవణ్‌కుమార్ వాదించారు. ఎమ్మెల్సీ భార్యను పోలీసులు ప్రశ్నించలేదన్నారు. పోలీసుల దర్యాప్తుపై అనుమానాలు అవసరం లేదని ప్రభుత్వ ప్లీడర్ మహేశ్వరరెడ్డి చెప్పారు. ఫోరెన్సిక్ లేబొరేటరీ నుంచి సీసీ ఫుటేజీ రిపోర్టు వచ్చాక ఇతరుల పాత్ర ఉంటే ఆ దిశగా దర్యాప్తు చేస్తామని చెప్పారు. ఈ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

చత్తీస్‌గఢ్ చర్చి ధ్వంసం కేసులో బిజెపి నేత సహా నలుగురి అరెస్ట్

న్యూఢిల్లీ : చర్చి ధ్వంసం కేసులో స్థానిక బిజెపి నేత సహా నలుగురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 2వ తేదీన నారాయణ్‌పూర్ సిటీలోని పాఠశాల ఆవరణలోని చర్చిని ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. బలవంతపు మతమార్పిడులు జరుగుతున్నాయన్న ఆగ్రహంతో కొందరు విశ్వహిందూ క్రిస్టియన్ పాఠశాల ఆవరణలోని చర్చిని ధ్వంసం చేశారు. ఆందోళనకారులను అడ్డుకునే సమయంలో ఓ సీనియర్ పోలీస్ అధికారికి తీవ్రగాయాలు కాగా, మరో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి చర్చి ధ్వంసం, పోలీస్ అధికారులపై దాడి, అల్లర్లు సెక్షన్‌ల మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నారాయణ్‌పూర్‌లో భద్రతా బలగాలను మోహరించామని జిల్లా అధికారి తెలిపారు.

మార్చిలో 'చలో అసెంబ్లీ'

(మొదటి పేజీ తరువాయి)

మహాసభ డిమాండ్ చేసింది. ధరలు తగ్గించాలని, నిత్యావసర సరుకులను చౌకధరల దుకాణాల ద్వారా సరఫరా చేయాలని, రైతాంగానికిచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేసింది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌లను, జాతీయ బీమా రంగాన్ని కాపాడుకోవాలని తీర్మానించింది. ప్రభుత్వరంగ బ్యాంకులను, రైల్వేలను ప్రయివేటీకరించొద్దని డిమాండ్ చేసింది. గ్రామ పంచాయతీ సిబ్బంది, స్కీమ్ వర్కర్లు, విఓఎలు, ఇంటిపనివారలు, శ్రామిక మహిళల సమస్యలు పరిష్కరించాలని మహాసభ డిమాండ్ చేసింది. ప్రయివేటు విద్యాసంస్థల్లో పనిచేస్తోన్న బోధన, బోధనేతర సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయాలని, టిటిడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ రంగంలోనే మందుల కంపెనీలను పునరుద్ధరించి ప్రజల ఆరోగ్యం కోసం జిడిపిలో ఐదు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేసింది. ఉపాధి హామీకి బడ్జెట్‌లో నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేయాలని, సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనాలు అమలు చేసి రక్షణ కల్పించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరింది. సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. వలంటీర్లకు కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలని కోరింది.

భారత ప్రభుత్వం
కేంద్ర పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పుల శాఖ
ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్, విజయవాడ
గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ - 520010
ఆంధ్రప్రదేశ్. ఇమెయిల్ : iro.vijayawada-mefcc@gov.in

F.No. 10-49/2018-IA.III
తేది. 21 డిసెంబరు, 2022

విషయం : డిజైన్ Ch. చిత్తూరు నుండి తచ్చూరు వరకు 6-లేన్ హైవేకి పర్యావరణ క్లియరెన్స్ (EC) మంజూరు. 0+000 నుండి Ch. EIA నోటిఫికేషన్ 2006 నిబంధన ప్రకారం భారతమాల పరియోజన కింద ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో కొత్తగా ప్రకటించిన జాతీయ రహదారి NH - 716B యొక్క 126+550.

తేది.21.12.2022న సబ్జెక్ట్ ప్రాజెక్ట్‌కు పర్యావరణ క్లియరెన్స్ (EC) మంజూరు చేయబడిందని తెలియజేయడం. అదే వివరాలు:
ప్రతిపాదన సంఖ్య:IA/AP/MIS/75727/2018.
EC గుర్తింపు సంఖ్య : EC22A034AP110261.
మరిన్ని వివరాల కోసం సందర్శించండి:www.environmentalclerance.nic.in

ప్రాజెక్టు డైరెక్టర్,
NHAI PIU - చిత్తూరు

భారత ప్రభుత్వం
కేంద్ర పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పుల శాఖ
ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్, విజయవాడ
గ్రీన్‌హౌస్ కాంప్లెక్స్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ - 520010
ఆంధ్రప్రదేశ్. ఇమెయిల్ : iro.vijayawada-mefcc@gov.in

F.No. 4-TNC099/2022-CHN/1382
తేది. 21 డిసెంబరు, 2022

విషయం : చిత్తూరు నుండి తచ్చూరు రహదారి (NH-716B) వరకు ఆరు లేన్ల హైవేల నిర్మాణం కొరకు తిరువళ్లూరు అటవీ డివిజన్‌లోని 14.029 హెక్టార్ల అటవీ భూమిని మళ్లించడం కోసం పర్యావరణ క్లియరెన్స్ (FC) స్టేజ్-1 మంజూరు చేయడం 3.4186 హెక్టార్ల విస్తీర్ణంలో తిరుమలరాజుపేట అటవీప్రాంతంలో ఉంది. ప్రాజెక్ట్ డైరెక్టర్, NHAI, PIU, చిత్తూరుకు అనుకూలంగా తిరువళ్లూరు జిల్లా నెడియం Rf's యొక్క హెక్టార్ల అటవీ ప్రాంతం.
ఫారెస్ట్ క్లియరెన్స్ (FC) స్టేజ్-1 సబ్జెక్ట్ ప్రాజెక్ట్‌కు 21.12.2022న మంజూరు చేయబడిందని తెలియజేయడం. అదే వివరాలు:
ప్రతిపాదన సంఖ్య : FP/TN/ROAD/53276/2020.
మరిన్ని వివరాల కోసం సందర్శించండి: www.forestclearance.nic.in / www.parivesh.nic.in

ప్రాజెక్టు డైరెక్టర్,
NHAI PIU - చిత్తూరు

KAKINADA MUNICIPAL CORPORATION
'e' PROCUREMENT NOTIFICATION

Roc No. E.5932/2022/E2, **Dated: 03-01-2023**

Tenders invited through ap e procurement platform for 31 works with an estimated contract value of **Rs. 14,22,74,232/-** from the eligible contractors in the following manner.

Three Works for an amount of Rs. 7,78,237/-
Last date and time for downloading bid documents : 09-01-2023 upto 10-00 AM
Last date and time for submission of bids : 09-01-2023 upto 10-30 AM

Thirteen Works for an amount of Rs. 3,47,05,307/-
Last date and time for downloading bid documents : 12-01-2023 upto 10-00 AM
Last date and time for submission of bids : 12-01-2023 upto 10-30 AM

Fifteen Works for an amount of Rs. 1,06,84,316/-
Last date and time for downloading bid documents : 27-01-2023 upto 10-00 AM
Last date and time for submission of bids : 27-01-2023 upto 10-30 AM

Tender Inviting Authority : **Commissioner, Municipal Corporation, Kakinada**
Mail: kkd_mplcorp@yahoo.com Call Centre Phone: 0884-2357722
Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Sd/- **K.RAMESH**
Commissioner,
Municipal Corporation, Kakinada

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
నమోదిత కార్యాలయం: IV/470A(పాతది)W/638A(కొత్తది) మణప్పురం హౌస్ వలపడ్ త్రిస్సూర్, కేరళ 680567
కార్పోరేట్ కార్యాలయం: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, మహారాష్ట్ర. ఫోన్ నం.022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీత/లు కంపెనీ నుండి వారి ద్వారా పొందిన అసలు మరియు రుణ సౌకర్యం యొక్క వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-పర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిపిన చివరి చిరునామాలకు సెక్షన్ 13 (2) ఆఫ్ సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద వారికి తేదిన నోటీసు జారీ చేయబడింది, దిగువ లెక్కించిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం అదనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీతలకు తెలియజేయబడుతుంది.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుని పేరు/లోను ఖాతా నంబర్/శాఖ	సృష్టింబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది & మొత్తం బకాయిలు
1	మెట్ట జగన్మోహనరావు, మెట్ట ప్రవంతి, తోకల పాపారావు MO90LALONS000005011138/ విజయవాడ.	డో.నం.1-128/2, సర్వే నం.75, మూల్యాంకనం నం.113, వి స్క్వేర్ రెస్టారెంట్ వద్ద, చెరువు బజార్, అమరావతి రోడ్డు, మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, పి.ఓ ఎపిఎస్‌పి కాలనీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్-522503.	15-12-2022	19-12-2022 & Rs.1008576/-

పై రుణగ్రహీత/లు సలహా ఏమనగా నోటీసు U/s. 13(2) జారీచేసిన తేది నుండి 60 రోజులలోగా మొత్తం బకాయిలు చెల్లించవలెను, విఫలమైనయెడల సెక్యురిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న తేదిన నోటీసు U/s. 13(2) యొక్క జారీ తేది నుండి 60 రోజులు దాటిన తరువాత తదుపరి చర్యలు తీసుకొనబడును.

తేది: 05.01.2023,
ప్రదేశం: విజయవాడ (ఆంధ్రప్రదేశ్)

సం/- అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్
POONAWALLA FINCORP
(గతంలో మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్: 201 మరియు 202, 2వ అంతస్తు, ఎపిఐ81, కోరెగావ్ పార్క్ ఎనెక్స్, ముంధ్వా, పూణె-411 036, మహారాష్ట్ర

SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఈ క్రింద ప్రస్తావించిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారులైన మీరు మీ యొక్క స్థిరాస్తి తాకట్టు పెట్టడం ద్వారా ఆస్తి సౌకర్యం(లు) పై పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) "యమ్ హెచ్ ఎఫ్ ఎల్" నుంచి హోమ్‌లోన్/లోన్స్ వినియోగించుకున్నారు. వీటిని తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు కావున మీ యొక్క లోన్/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. మొత్తం బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 యొక్క విభాగము 13(2) క్రింద దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/ హామీదారులు యొక్క చివరిగా తెలిసిన చిరునామాకు డిమాండ్ నోటీసు జారీ చేయగా అవి అందజేయబడక తిరిగి వచ్చినందున ప్రత్యామ్నాయ మార్గంగా ఇందులో ఉన్న అంశాలను సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3(1) తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం ప్రచురించవలసి వచ్చినది. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారులు సెక్యూరిటీలు, బకాయి మొత్తం, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండు నోటీసు తేదీ, అందులో పేర్కొన్న మొత్తం యొక్క వివరాలు ఈ క్రింది వివరించబడ్డాయి.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు పేర్లు మరియు లోను మొత్తం	సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరాలు	డిమాండు నోటీసు తేది	బకాయి మొత్తం రూ.లో
1. పురిబండి శ్రీనివాసరావు, రమా పురిబండి లోన్ మొత్తం: రూ.21,00,000.00/- లోన్ నెం. HL/0219/H/14/000017	గుంటూరు జిల్లా, తాడికొండ ఉపజిల్లా, లామ్ గ్రామ్ పంచాయతి ఏరియా, లామ్ గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ ఎస్.నంబర్లు. 268 మరియు 301, సబ్ డివిజన్ ప్రకారం లామ్ డో.నంబర్లు. 268/4ఎ, 4బి, 301/2ఎ, 2బి, 2సి, కవర్‌చేయబడిన పరిధిలో ఎసి. 10-00 సెంట్లు మరియు అదే అవిభక్త అందులో ఇంటి ప్లాట్లు విజిటిఎమ్ ఉదా ప్రకారం, బేరింగ్ ఎల్.పి.నం.01/2010/ జిఎస్‌టి, లే అవుట్ ప్రకారం బేరింగ్ ప్లాట్ నం.26, కవర్‌చేయబడిన పరిధిలో 267 చ.గజాలు. ఖాళీ సైట్ ఉన్న హద్దులు: తూర్పు: ప్లాట్ బేరింగ్ నం.49: 40 అడుగులు., దక్షిణం: ప్లాట్ బేరింగ్ నం.27: 60 అడుగులు., పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు: 40 అడుగులు., ఉత్తరం: ప్లాట్ బేరింగ్ నం.25: 60 అడుగులు.	26.11.2022	రూ. 19,96,707.00/- (పంతొమ్మిది లక్షల తొంభై ఆరు వేల ఏడు వందల ఏడు రూపాయలు మాత్రమే) తిరిగి చెల్లించే వరకు తదుపరి వడ్డీ @15.80 శాతం పి.ఎతో పొందదం.

ఈ నోటీసు తేదీ నుంచి పైన ప్రస్తావించినట్లుగా డిమాండు చేసిన మొత్తం బకాయిలను భవిష్యత్తు వడ్డీతో పాటుగా 60 రోజులలోగా చెల్లించవలసినదిగా రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారులైన మీకు సమాచారం ఇవ్వడమైనది. విఫలమైన పక్షంలో దిగువ సంతకందారు చట్టం ప్రకారము పైన ప్రస్తావించిన సెక్యూరిటీ/లను స్వాధీనము చేసుకొనుటకు చర్యలు తీసుకుంటారని తెలియజేయడమైనది. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న సెక్యూరిటీలను మా అనుమతి లేకుండా విక్రయం లేదా లీజు ఇతర మార్గాల ద్వారా బదాలీ చేయకుండా మీరు నిరోధించబడినారని దయచేసి గమనించగలరు.

ప్రదేశం : గు